



రైల్వేస్టేషను వాతావరణం చాలా నిశ్శబ్దంగా ఉంది. బయట మంచు దట్టంగా కురుస్తోంది. గదిలో సంజీవరావు ఒక్కడూ కుర్చీలో కాళ్ళు ముడుచుకొని కూర్చున్నాడు. వరండాలో పోర్టరు కంబళి ఒకటి కప్పుకొని చలికి వణుకుతూ లాంతరు నీడలో కునికిపాట్లు పడుతున్నాడు. మధ్య మధ్య వాడి ఉబ్బసము, దగ్గు సంజీవరావు ఆలోచనల్ని పాడుచేస్తోంది. ఈ రాత్రి సంజీవరావు ఆలోచనలు చాలా దూరం పోయాయి. పది సంవత్సరాల క్రితం అయితే ఆ ఆలోచనలు వేరుగా ఉండేవి అవి అతను పెళ్ళి చేసుకుని కొత్తగా భార్య కాపురాని కొచ్చిన రోజులు. మామగారు బ్రతికి ఉన్నారు. తను హైస్కూలుకి ఫస్టుగా పాసయ్యాడు ఊళ్లో వాళ్ళంతా కాలేజీలో చేరమన్నారు మామగారు మాత్రం చిరునవ్వుతో అన్నాడు "ఎందుకోయ్ ఈ కాలేజీ చదువులు సంజీవరావు! నాలుగేళ్ళ ని కాలమంతా వృధాచేసి, చివరికి బి. ఏ పాసయి తిరిగి తిరిగి మళ్లీ ఈ గుమాస్తా ఉద్యోగాల కోసం తిరుగవలసిందేగా ?

"నేనూ నా చిన్నతనంలో ఇలాగే చదువు చదువు అని ఏడిచాను. మా ఇంటిపక్క రామ్మూర్తి నాయుడు పద్దెనిమిదేళ్లదాకా ఊరిమీద తిరిగి ఫుట్‌బాల్ ఆటలు, నాటకాలతో రోజులన్నీ గడిపి రైల్వేలో బొగ్గు కొట్టే ఖలాసీగా చేరాడు నేను బి. ఏ. పాసయి గుమాస్తాగా చేరాను ఇద్దరం ఆ రోజుల్లో పక్క పక్క జాగాలు కొన్నాం ఇప్పుడు ? రిటైరై రామ్మూర్తి తన జాగాలో బంగళా కట్టించాడు. నేను ఉన్న జాగా అమ్ముకొని అద్దెఇంట్లో ఉంటూ ఈ వయస్సులో కూడా కైవు కొట్టుకుంటూ బతుకుతున్నాను. నా అదృష్టం బాగుండి, నీవంటి యోగ్యుడు కట్నం లేకుండా
నా కూతుర్ని చేసుకోబట్టి గాని, లేపోతే
పెళ్ళి కూడా చెయ్యలేని దౌర్భాగ్యుణ్ణయ
అంచేత నామాట విని ఉద్యోగంలో చేరు. రామ
స్నేహితు డొకడు రైల్వేలో పెద్ద అ
ఉన్నాట్ట. అతనితో చెప్పి నీకు స్టేషను మా
గిరీ ఇప్పిస్తా" అన్నాడు. మామ... ప
ఎంతో బరువైనదిగానూ, విలువైనదిగానూ
తాయి సంజీవరావుకి రైల్వేలో చేరాడు రామ
నాయుడు దయవల్ల మామగారి ఊరే
కంపెనీవాళ్ళ తనూ, భార్య, అత్తగారూ,
గారూ, బావమరిది—మరింకెవరూ లేరు.
గారి ఆదాయంతో ఇంటి ఖర్చు జరుగుతు
తన ఆదాయంతో తనూ, భార్య, బావమర
సాగా సినిమాలూ, ఊళ్ళు తిరుగుతూ,
చేస్తూ హాయిగా కాలం గడిపేవారు
రోజుల్లో ఆలోచనలు ఈనాటి ఆలోచనల్లా
కుంటాయ్ ? అప్పటి ఆలోచనల్లో మ
చావులేదు ముగ్గురు ఆడసంతానం, ఒక మొగ స
లేరు భార్య ఉబ్బసం జబ్బు లేదు తన
బంతోబాటు తనమీదే ఆధారపడే అత్తగారు
మరిదీ లేరు. పదేళ్ల తరువాత పరిస్థితు
ఆయే అవకాశం ఉందని తను అనాడు అన
లేదు మామగారు చెప్పనూ లేదు. పదేళ్ళ
ఆరోజుల్లో రామ్మూర్తినాయుడు ఒక చి
రయ్యాడు ఎక్కడో రంగూన్‌లో ఉన్న అ
మేనమామ చచ్చిపోగా బోలెడు ఆస్తి రామ
వచ్చింది సంజీవరావుకి మేనమామలు లేరు
ఇంకా అసిస్టెంటు స్టేషన్‌మాస్టరుగానే
కనీసం పెద్ద స్టేషనైనా ఇంకా దొ
సంజీవరావుకి ఈ రోజుల్లో ఇంటికి
భయం అర్ధరాత్రి దాకా డ్యూటీ చేసి ఇంటి



## వై. రఘునాథరావు





రాత్రల్లా భార్య దగ్గరగానే ఉంటుంది. నిద్ర పట్టు లేదు. క్రితంరోజు రాత్రి తనతో ఆమె అంది :

“నన్నూ, పిల్లల్ని ఏ మండ్రైనా ఇచ్చి చంపేయండి. మీ కీ బెరు విరగడౌతుంది. నన్ను ఏరి కోరి నేను కున్నందుకు మిమ్మల్నేం సుఖపెట్టగలిగాను ? నన్ను పెళ్ళాడిన దగ్గరనుంచి మీ కెప్పుడూ ఏవో కష్టాలు, ఇబ్బందులూ తప్ప ఒక్కరోజు కూడా మిమ్మల్ని సుఖపెట్టలేకలేకపోయాను” అని ఎందుకో తను ఆ క్షణాన అనుకున్నాడు; ఆమె జీవితాన్నంతటినీ తనకోసం త్యాగం చేస్తున్న ఈ ఇల్లాలిని ఎలాగైనా సుఖపెట్టి ధన్యుణ్ణవుదామని. ఆమె ఎప్పుడూ తన దుర్భరం రోగానికి తన ఖర్మని నిందించుకుంటుంది కాని, నయం చేయలేని భర్త బీదరికాన్ని నిందించదు. ఆ రోజుల్లో ఆమె అంత అందమైన అమ్మాయి ఆ ఊళ్ళో లేదనేవారు. అటువంటిది ఆమెను తను చేసుకుంటానంటే వెంటనే ఒప్పుకుంది. ఉదార స్వభావానికి తను ఏం ప్రత్యుపకారం చేయగలిగాడు ?

ఆఖరి గూడ్సుబండీ పది నిముషాల క్రితమే వెళ్ళిపోయింది మరో గంటదాకా బళ్ళు లేవు తర్వాత మెద్రాసు పోయే మెయిలు వస్తుంది. మెయిలు వెళ్ళిన రెండు గంటలకి రెండో చిన్న మాస్టరు దామోదరం డ్యూటీకి వస్తాడు. అతడికి స్టేషన్ ఇనప్పెట్టె తాళంచెవులు ఇచ్చేసి సంజీవరావు ఇంటికి వెళ్ళిపోతాడు. ఆ ఇనప్పెట్టెలో అది చిన్న స్టేషన్ అవడం మూలాన్ని వెయ్యి, రెండువేల కంటే ఎక్కువగా ఎప్పుడూ ఉండదు కాని ఆరోజున పదివేల రూపాయలు జమ అయ్యాయి. అందుకే ఈ ఆలోచనలన్నీను సంజీవరావుకి కుర్చీ లోంచి లేచాడు. వణుకుతున్న చేతులతో ఇనప్పెట్టె తెరిచాడు. లోపలున్న నోట్ల కట్టలన్నీ కోటు జేబుల్లోను, లోపలి జేబుల్లోనూ కూరాడు.

“బాబయ్యా! కొంచెం స్టేషన్ చూస్తూండు. నేను ఇంటికి వెళ్ళి గంటలో వస్తాను” అని చెప్పి బయలుదేరాడు. అతని భార్యా, బావమరిదీ అప్పుడే భోజనాలు చేశారు. ఆమె వంటిల్లు కడుగుతోంది. బావమరిది పీటలూ, చెంబులూ, కంచాలూ సర్దుతున్నాడు అత్తగారూ, పెసలూ ఏవాడో భోజనాలు చేసి నిద్రపోతున్నారు. సాధారణంగా గట్టిగా తట్టే తలుపు టక్కు టకుమని మువి వేళ్ళతో కొట్టాడు సంజీవరావు. “ఎవరు ?” అంది భార్య. “నేనే తప్పుత తలుపు తియ్య” అన్నాడు వణుకుతున్న కంఠంతో. సంజీవరావుని చూసి ఇద్దరూ ఆశ్చర్యపోయారు. “అలా దొంగ వెధవని చూసినట్లు చూస్తారేం ? తలుపు గడియ వెయ్యండి వంటింట్లోకి ఇద్దరూ రండి మీతో కొంచెం మాట్లాడాలి” అన్నాడు సంజీవరావు. ఇద్దరిముందూ నోట్ల కట్టలు ఉంచాడు


“ఇంత డబ్బు ఎక్కడిది ?” అంది భార్య.


“స్టేషను ఇనప్పెట్టె లోనిది” అన్నాడు

“ఎందుకు తీసుకొచ్చావ్ ?” అన్నాడు బావమరిది.

“మీ కిద్దరికి నేను చెప్పేదంతా జాగ్రత్తగా వినండి;

నే నన్ని ఆలోచించుకొనే ఈ పని చేశాను మరో మార్గం నా కేమీ కనుపించలేదు ఈ రాత్రి మెయిలులో నేను మెద్రాసు పారిపోతాను ఈ డబ్బు వెంటనే దాచేయండి నే నెక్కడికి వెళ్ళిందీ బ్రహ్మకైనా చెప్పకండి భగవంతుడు మేలుచేస్తే మళ్ళీ ఎప్పుడైనా మిమ్మల్ని కలుస్తాను నన్ను కలియు దానికి మాత్రం ప్రయత్నం చెయ్యకండి ఈ డబ్బుతో ఇకమీదైనా హాయిగా బతకండి వస్తాను”






# ఎక్కువ పాలు!
# ఎక్కువ వనస్పతి!

ప్రతి వ్యక్తి సంపూర్ణమైన పోషణ పొందాలంటే యితర ఆహారమునకు పైగా రోజూ కనీసము 280 గ్రాముల పాలు త్రాగాలని ఆహార పోషణ నిపుణులు సిఫార్సుచేస్తారు. ప్రోటీనులు, ఖనిజ లవణములు, విటమినులు మరియు జిడ్డు పదార్థములు అన్నీ కలిగిన పాలు సంపూర్ణమైన ఆహారము. శాకాహారులకు ఎంతో అవసరమైన జంతు సంబంధమైన ప్రోటీనులు ఒక్క పాలనుండి లభించాలి. దురదృష్టవశాత్తు, మన దేశములో త్రాగుటకూ, పాల తయారులను చేయుటకూ తల ఒక్కింటికి రోజుకు మొత్తము 140 గ్రాముల పాలు మాత్రమే లభిస్తున్నాయి. మూడవ ప్రణాళిక ఆఖరుకు కూడ 145 గ్రాముల పాలు మాత్రమే లభిస్తాయి.

రవాణా సౌకర్యములు పెరుగుట వలన మరియు హెచ్చు అధునిక డెయిరీలు ఏర్పడుట వలన త్రాగుటకు ఎక్కువ పాలు



లభిస్తాయి ఇది జనులకే కాకుండా పాలు సరఫరాచేసేవారికి కూడ మంచిదే. ఎందుకంటె, పాల తయారులను అమ్మేదాని కంటె పాలను అమ్ముట వారికి ఎక్కువ లాభసాటియైనది.

అయినా, పాలను ఎక్కువగా త్రాగటము మొదలుపెడితే నెయ్యి ఉత్పత్తి తక్కువ అవుతుంది ప్రపంచమంతటా అభివృద్ధిగాంచిన దేశములలోవలె మన దేశములోకూడ నెయ్యివంటి పేర్కొన్న జిడ్డు పదార్థమునకు ఎక్కువ అవుతున్న గిరాకీని క్రమంగా వనస్పతి తీరుస్తుంది. డెయిరీ పరిశ్రమలు బాగుగా నిర్వహింపబడుతున్న వెన్న సమృద్ధిగాగల డెన్మార్క్ మరియు హాలెండులలోకూడ వనస్పతివంటి పేర్కొన్న శాక జిడ్డు పదార్థమే ఎక్కువగా వాడబడుతోంది. విటమినులు కలిగిన వనస్పతి శుద్ధమైన పాల జిడ్డు పదార్థములగు వెన్న, నెయ్యివలె సరిసమానముగా పోషకమైనది. అంతేకాకుండా, సులభముగా లభించే శాకమూనెల నుండి తయారుచేయబడుతున్నది కనుక వనస్పతి ఎంతో పొదుపైనది కూడా.

**వనస్పతి మరియు అటువంటి జిడ్డు పదార్థములు ప్రపంచమంతటా వాడబడుతున్నాయి!**

ఇంకా వివరములకు యీ ఎడ్రసుకు వ్రాయండి :

ది వనస్పతి మ్యానుఫేక్చరర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా

ఇండియా హౌస్, ఫోర్టు స్ట్రీట్, బొంబాయి-1

[WT-VMA-3904]


## యుగధర్మం

అని లేచాడు. అతని భార్య ఏడవడం ప్రారంభించింది "ఏడుస్తా వెందుకూ ?" అన్నాడు సంజీవరావు.

"నా కీ డబ్బూ వద్దు, సుఖమూ వద్దు. మీరే కావాలి. మీరులేని ఈ పాపిష్టి డబ్బు నా కెందుకు? నే నెప్పుడైనా మిమ్మల్ని డబ్బు లేదని వేధించానా? ఒక్కనాడైనా ఈ దిదరికం భరించలేనని మీతో అన్నానా ? నాకోసం ఈపని ఎందుకు చేశారు? పోలీసువాళ్ల భయంతో మీరు ఆజన్మాంతం పరారై దొంగచాటుగా బతుకుతూ ఉంటే ఈ డబ్బు నేను అనుభవిస్తూ కాలం గడపనా ? వద్దండీ, నా మాట వినండి ! ఈ డబ్బు మళ్లీ దాని జాగాలో పెట్టేయండి"

"నేను సాధారణంగా ఒక నిశ్చయానికి రాను. వచ్చేనా, అనుకున్నంతా చేసి తీరుతాను. నీ కిప్పుడీ క్షణంలో అలా అనిపిస్తుంది గాని కొన్ని రోజులు గడిచాక, నేను చేసిన పని నువ్వు తప్పక హర్షిస్తావు. మనిషంటూ జన్మించాక సుఖంకోసం ప్రాకులాడ్డం వాడి జన్మహక్కు దాన్ని ఎవరూ కాదనలేర్తు. గవర్నమెంటువారు నేను చేసిన పనిని ఆమోదించక పోవచ్చు. కాని నాకు నమ్మకముంది. మనవాళ్ళంతా నేను చేసిన పనిని తప్పక మెచ్చుకుంటారు" బావమరిదివైపు తిరిగాడు : "నువ్వింతవరకు మా దరిద్రంలో పాలు పంచుకోవడమే తప్ప ఒక్కనాడూ నీ దారి నువ్వు వెదుక్కోవడానికి గాని, మాకేవిధమైన సాయం చెయ్యడానికి కాని ప్రయత్నం చెయ్యలేదు ఈనాడు విధిలేక నా భార్యనీ, బిడ్డల్నీ నీ చేతుల్లో పెడుతున్నా. ఈ ఇంటికి ఇకమీదట మొగదిక్కు నువ్వే నీబాధ్యతని గుర్తించి ఇకమీదైనా మన కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండు వస్తాను." నిద్రపోతున్న బిడ్డల్ని అత్తగారినీ ఒక్కసారి చూసేసి విసురుగా బయటికి వెళ్లిపోయాడు సంజీవరావు. అతని భార్య వంటిట్లో సన్నగా ఏడుస్తూనే ఉంది. బావమరది ఏం చెయ్యడానికీ పాలుపోక నిశ్చేష్టుడై వంటింటి తలుపుకి చేరబడి కూర్చుండి పోయాడు

అది చిన్న స్టేషను. మెయిలు ఆగదు మెయిలు పక్కస్టేషను వదిలింది టోకెన్, బెత్తానికి కట్టడానికి పరవయ్యను లేపలేదతను మెయిలు కొటర్ సిగ్నల్ దగ్గర టోకెన్‌తో ఉన్న పికప్ లేకపోగానే కూతవేసుకుంటూ వేగం తగ్గింది. పరవయ్యని గబగబా లేపాడు సంజీవరావు. "పరవయ్యా ! కొంప మునిగింధోయ్ ! నాకు నిద్ర పట్టేసింది. మెయిలుకి టోకెన్ అందలేదు. ఇంద. చప్పున హూప్‌కి కట్టు— ప్లాట్‌ఫారమ్‌మీద అందించేద్దాం." అన్నాడు. మెయిలు ప్లాటుఫారంమీద ఆగిపోయింది. పరవయ్య ఇంజనువైపు పరుగెత్తాడు టోకెన్ బెత్తం డ్రైవరుకి అందివ్వడానికి. చీకటిలో ప్లాటుఫారంమీద సంజీవరావు ఆకుపచ్చరంగు దీపం ఆడించాడు. మెయిలు కూతవేసి మళ్లీ కదిలింది. వేగం హెచ్చుతూంటే ఒక కంపార్ట్మెంట్ ఊతగుబం అందుకుని ఎక్కిపోయాడు సంజీవరావు. తిరిగివచ్చిన

శరనయ్యకి సంజీవరావు కనుపించలేదు. డ్యూటీకి తప్పిన దామోదరానికి కనుపించలేదు సంజీవరావు ఇంటికి వెళ్లి కనుక్కుంటే ఇంటికి రాలేదన్నారు. పోలీసు రిపోర్టుఇచ్చారు ఊరల్లా వెదికారు సంజీవ రావు కనుపించలేదు ఇనప్పెట్టె పుర్నాడు వారు తాళంచెవులతో తీస్తే అందులో పదివేలు కనుపించ లేదు. సంజీవరావు మరి ఎవ్వరికీ కనుపించలేదు.

మద్రాసునుంచి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి ఢిల్లీ వెళ్లాడు సంజీవరావు! తోవలో ఒక వ్యాపారస్తుడితో పరిచయం అయింది. ఢిల్లీ వెళ్లే సరికి ఇద్దరికీ బాగా పొత్తు కుదిరింది ఆ వ్యాపార స్తుడు తన సంస్థకి మేనేజరుగా చేస్తానన్నాడు సంజీవరావుని నీ పేరేమిటంటే కృష్ణమూర్తి అన్నాడు సంజీవరావు నీ ప్రాంతం వాడివంటే మైసూరు అన్నాడు ఇద్దరూ కలిసి ఒకహోటల్‌లో దిగారు. ఒక గదిలో బసచేశారు. భోజనాలుచేసి పడుకున్నాక సంజీవరావుకి ఒక కలవచ్చింది.

తాను పడుకున్న కిటికీలోంచి పుష్పకవిమానం వచ్చింది. తన స్నేహితుడు పట్టుపంచ, సిల్కులాల్చీ తొడుక్కుని మెడలో పూలదండవేసుకుని పకపక నవ్వుతూ ఆ విమానం ఎక్కాడు తనుమాత్రం మంచంమీదినుంచి కదలకుండా అలా చూస్తున్నాడు ఎవరో తనను గుంజుతున్నారు పక్కకి చూస్తే తన మామగారు

“అదేమిటోయ్! రథం వెళ్లిపోతూంది నువ్వూ ఎక్కు” అంటున్నాడు బిగ్గరగా. “ఎలా ఎక్కను? నాకు టిక్కెట్టులేదే!” అన్నాడు తను స్నేహితుడు పకపకా నవ్వాడు “ఫరవాలేదు రావోయ్ నీటిక్కెట్టు నేను తీస్తానులే” అన్నాడు రథం కిటికీలోంచి వెళ్ళి పోతోంది “ఆగు! నేను ఆకుపచ్చ లాంతరు తెస్తాను” అని తాను లోపలికి పరుగెత్తాడు అలా పరుగెత్తు తూనే ఉన్నాడు చుట్టూ చీకటి అలసిపోతున్నాడు, ఏడుస్తున్నాడు “ఎందుకు నాయనా! అలా ఊరికే పరుగెత్తుతున్నావ్?” అన్నాడొక సాధువు ఎదురు పడి “బండి వెళ్లిపోయింది నా ఆకుపచ్చలాంతరు కనుపించడంలేదు” అన్నాడు

“ఇదిగోనండీ; మీ ఆకుపచ్చలాంతరు! మర చెంబులో దాచాను ఇదుగో” అంది తన భార్య అది తన శోభనం—గది, గదినిండా అనేక తినుబండారా లున్నాయి తాను పూలరంగడిలా అలంకరించుకొని మంచం మీద పడుకున్నాడు తన భార్య మంచంమీద కూర్చొని మరచెంబు మూతవిప్పుతోంది ఎప్పటికీఆ మూత విడదూ! “చప్పున విప్పూ! నాకు దాహం వేస్తోంది” అన్నాడు ఆమె నవ్వుతోంది కాని మూత మాత్రం అలా తిరుగుతూనే ఉంది తనకి కోపంవచ్చి ఆమె దగ్గరనుంచి మరచెంబు లాక్కున్నాడు మూత విప్పాడు. మరచెంబు మీదికి ఎత్తాడు అందు లోంచి గలగలమని రూపాయలూ, నోట్లూ పడుతున్నాయి. ఆ నోట్లన్నీ ఆకుపచ్చనోట్లే

“అమ్మో! ఎంతడబ్బో! ఎక్కడివండీ ఈ మారు రూపాయల నోట్లన్నీ? అంది తన భార్య ఏకోసం; మన కోసం తెచ్చాను. ఇంక జాగ్రత్తగా దాచు” అన్నాడు. ఆమె చెయ్యిచాపి ఆ నోట్లు ముట్టుకుంది. చెంబులోంచి ఒక నాగు పాము సర్రున వచ్చి ఆమెను కాటేసింది. ఆమె కెవ్వున కేకవేసి పడిపోయింది. “అయ్యయ్యో! ఎవరో ఆడమనిషి పడిపోయింది నీళ్లు జల్లండ్రా” అంటూ రెవరో ఒక పెద్దగుంపు పోగయింది ఆమె చుట్టూ అంతా సిల్కులాల్చీలు కట్టుకున్నవారు, సూట్లు తొడుక్కున్నవారూ

“ఆమె నా పెళ్లాం. నన్ను చూడనియ్యండి” అన్నాడు తను ఎవరో టిక్కెట్టు కలెక్టరువేషంలో ఉన్నవాడు తనని ఆపాడు — వరనయ్య! “నీ టిక్కెట్టు ఏదయ్యా! నువ్వీ బండి ఎక్కడానికి వీల్లేదు” అంటున్నాడు. అంతా కలిసి తన భార్యని ఒక ఫస్టుక్లాసులో ఎక్కించారు. ఆమె వళ్లంతా పసుపుపచ్చగా ఉంది ఆమె వాళ్లందరితో పకపక నవ్వుతూ తనవైపు తిరిగి చేతి రుమాలు ఊపింది “నేనూ నీతో వస్తాను” అన్నాడు “రండి” అంది ఆకుపచ్చ లాంతరు ఊపాడు బండి ప్లాటుఫారం వదిలింది. “చటున ఎక్కండి” అందామె పరు గెత్తి, పరుగెత్తి ఒక కంపార్టుమెంటు ఊతగజం అందుకున్నాడు. చెయ్యి జారింది. కిందపడిపోయాడు. రైలు పట్టాలమీద బుర్ర పడిపోయింది. బుర్ర మీదనుంచి రైలు చక్రాలు ధనధన శబ్దం చేసు కొంటూ వెళ్లిపోతున్నాయి. కెవ్వున కేకవేశాడు.

సంజీవరావుకి తెలివొచ్చింది పక్కనే మంచం మీదఉన్న వ్యాపారస్తుడి గుండెలో బాకొకటి గుచ్చిఉంది అతని తెల్లచొక్కాలోంచి బాకు తీసి పిచ్చివాడిలా చూడడం మొదలుపెట్టాడు గది తలు పులు ఎవరో గుద్దుతున్నారు తను మళ్లీ ఈ లోకం లోకి వచ్చేలోగా తలుపుని ఎవరో బలంగా తన్నారు. అది ఊడిపడింది ఓ పదిమంది మనుష్యులు గదిలోకి జొరబడి లైటువేశారు సంజీవరావు ఇంకా బాకుని అలానే పట్టుకుని మంచంమీది శవం వైపూ, వచ్చినవాళ్లవైపూ వింతగా చూస్తూనే ఉన్నాడు

కోర్టులో నీపేరేమిటంటే కృష్ణమూర్తి అన్నాడు నీ బంధువులెవరు? అంటే నా కెవరూ లేరు; నేను ఏకాకిని అన్నాడు. కోర్టువారు ఇతణ్ణి నమ్మ లేదు. యావజ్జీవ కారాగార శిక్ష వేశారు. సంజీవ రావు మరి పదిహేను సంవత్సరాలదాకా ఎవ్వరికీ కనుపించలేదు.

పదిహేను సంవత్సరాలలో సంజీవరావులో చాలా మార్పులు వచ్చాయి అతని జుత్తు బాగా నెరసింది గడ్డం పెంచాడు ఇన్ని దీర్ఘ హేమంతాలూ అతను ఎవ్వరితోనూ మాట్లాడలేదు ఎవ్వరికీ ఉత్తరాలు రాయలేదు ఈ పదిహేను సంవత్సరాలలోనూ అతనిలో ఒకే ఒక ఆలోచన తన భార్య, బిడ్డలు ఏమయ్యారు? జైలునుంచి బయటికి రాగానే తన ఊరు బయలుదేరాడు

ఊళ్లో చీకటపడేదాకా ఎవరికీ కనుపించలేదు చీకటపడ్డతర్వాత రామ్మూర్తినాయుడు ఇంటికి వెళ్లాడు గేటుదగ్గర అటూ ఇటూ తిరుగు తూంటే, ఓ పదహారు — పదిహేడేళ్ల అబ్బాయి ఇంట్లోంచి బయటికి వచ్చాడు.

“అబ్బాయ్! మాట” అన్నాడు సంజీవరావు ఇతని పాతబట్టలూ, మాసిన తల, గడ్డం చూసి కాస్త జంకాడు ఆ అబ్బాయి

“ఏం? ఏం కావాలి?” అన్నాడు.


# ఉచితం

వివిధ ఆకర్షణీయమైన రంగులలో నియమిత పరిమాణములలో శాలువలు కొనండి ధర



రు 7/-పోస్టేజి రు 1/50
2 శాలువలు రు. 13/-పోస్టేజి రు 2/-3 శాలువలు రు 18/- పోస్టేజి ఉచితం. ప్రతి శాలువతో ఒకకొత్తసంవత్సరం డైరి ఉచితం.
మీఅడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

HIMALAYAN FABRICS
(APW) Faridabad (Near Delhi)





మృదువైన, సొగసైన
శిరోజములకు





గోల్డన్
ఆమ్లా

సువాసనకు
నాణ్యతకు
సాటిలేనిది

బెంగాల్ కెమికల్

కలకత్తా
బొంబాయి
కాన్పూరు



TB/G/127

# యుగధర్మం

"రామ్మూర్తి నాయుడుగారు ఇంట్లో ఉన్నారా?"

"మా తాతకి ఒంట్లో బాగులేదు లోపల పడుకున్నాడు" అన్నాడు కుర్రాడు

"అయితే నువ్వు వెళ్లి నీ పాత స్నేహితుడొకాయన నిన్ను చూడ్డానికి వచ్చాడని మీ తాతగారితో చెప్పు" అన్నాడు సంజీవరావు.

అబ్బాయి మళ్లీ అనుమానంగా ఇతడివైపు చూసి చివరికి లోపలికి వెళ్లాడు కాస్సేపటిలో బయటికి వచ్చి "రమ్మంటున్నారు" అన్నాడు సంజీవరావుని వాళ్ల తాతయ్య గదిలోకి తీసుకువెళ్లాడు నాయుడు సంజీవరావుని గుర్తుపట్టలేదు సంజీవరావు అతని మంచందగ్గర వేసిన కుర్చీలో కూర్చుంటూ "మీతో ఏకాంతంగా మాట్లాడాలి" అన్నాడు.

ముసలాయన అబ్బాయివైపుచూసి "ఆ తలుపు ఓరగా వేసి పో" అన్నాడు.

కుర్రవాడు మళ్లీ అనుమానంగా చూశాడు

"ఫరవాలేదురా నువ్వెళ్లు" అన్నాడు నాయుడు.

అబ్బాయి వెళ్లిపోయాడు గదిలో ఇద్దరే మిగిలారు. ఆ గది చాలా పరిచితమైన గది సంజీవరావు చాలాసార్లు ఈ గదిలో రామ్మూర్తితో చదరంగం ఆడేవాడు ఆ గదిని చూడగానే సంజీవరావు కళ్లవెంట నీళ్లు తిరిగాయి ముసలాయన నీరసమైన గొంతుకతో "ఎందు కేడుస్తారు ?" అన్నాడు

"ఈ గదిని చూస్తూంటే పాత విషయాలు ఏవేవో జ్ఞాపకం వస్తున్నాయండి" అన్నాడు రావు.

"క్షమించాలి నేను మిమ్మల్నింకా పోల్చుకోలేదు" అన్నాడు ముసలాయన

ముసలాయనమీదికి బాగా వంగి "నేను సంజీవరావుని" అన్నాడు చాలా మెల్లిగా ముసలాయన గతుక్కుమన్నాడు. ఆయనికికూడా దుఃఖం వచ్చింది

"మళ్లీ ఎన్నాళ్లకి చూశాను నాయనా నిన్ను! కాలం ఎంత పాపిష్టిది నిన్నే పోల్చుకోనివ్వకుండా చేసింది నన్ను ఇన్నాళ్లూ ఎక్కడున్నావ్ ? ఏం చేస్తున్నావ్ ?"

సంజీవరావు నిట్టూర్చాడు "అదంతా ఓ పెద్ద కథ. అదలా ఉంచండి. "నా భార్యాబిడ్డలు ఇప్పుడెక్కడున్నారో మీకు తెలుసా ?" అన్నాడు. ముసలాయన మళ్లీ ఆశ్చర్యపోయాడు

"ఏమిటీ ? ఇన్ని సంవత్సరాలూ వాళ్ల సంగతే నువ్వు కనుక్కోలేదా ? భలేవాడివోయ్ ! నాకు మాత్రం ఎలా తెలుస్తుంది ? నువ్వు పారిపోయిన నెల్లాళ్లలోనే ఈ ఊరొదిలి వెళ్లిపోయారు ప్రస్తుతం విశాఖపట్నంలో ఉంటున్నారని ఆమధ్య ఎవరో అన్నారు అంతకు మించి నాకు మరేమీ తెలియదు"

సంజీవరావు లేచాడు

"అదేమిటోయ్ అప్పుడే లేచావ్ ? కూర్చో కూర్చో ఇప్పుడు నువ్వు వెళ్లాలన్నా బళ్లు లేవు. ఈ రాత్రికి ఇక్కడ భోజనం చేసి విశ్రాంతి తీసుకోవి, తెల్లవారు జామున బండికి వెళుదువుగానిలే" కాసేపాగి మెల్లగా అన్నాడు "నిన్ను ఇంట్లో ఇప్పుడు పోల్చినవా రెవ్వరూ లేరు, నేను తప్ప. అంచేత భయంలేదు"

భోజనం చేసి రాత్రంతా చదరంగం ఆడారు ఇద్దరూ అన్ని ఆటలూ సంజీవరావు ఓడాడు. "ఏ మనస్సు ఆటమీద లేదోయ్" అన్నాడు ముస

తాయణ నిరుత్సాహంగా.

తెల్లవారు జామున బండిలో బయలుదేరి విశాఖపట్నం చేరుకున్నాడు విశాఖపట్నం వీధులు మూడు రోజులు తిరగ్గా తిరగ్గా, మూడో రోజున స్నేహితుడొకడు బీచిలో కనుపించాడు. అతడి దగ్గర చేరి మెల్లగా తనెవరో చెప్పాడు.

స్నేహితుడికి జాలి, విచారం వేశాయి. "ఎంతగా మారిపోయావురా ! మా ఇంటికి పద. వాళ్ళ గురించి వాకబుచేసి నీకు చెప్తాను" అన్నాడు.

మర్నాడు చీకటి పడుతూంటే స్నేహితుడు ఇంటికి వచ్చాడు ఒక రిక్షా మాట్లాడాడు రిక్షాలో సంజీవరావుని కూడా కూర్చోపెట్టుకుని బయలుదేరాడు డాబా—గార్డెన్స్‌లో ఒక భవనం ముందు ఆగింది రిక్షా రిక్షావాడికి డబ్బులిచ్చి దిగాడు సంజీవరావూ దిగాడు.

"అదే నీ ఇల్లు" అన్నాడు స్నేహితుడు భవనాన్ని చూపిస్తూ.

భవనాన్ని నిండుగా విద్యుద్దీపాలతో అలంకరించారు. ఇంటిముందున్న తోటలోని లౌడ్‌స్పీకర్‌లోంచి సినిమా పాటలు వినిపిస్తున్నాయి ఇల్లంతా వచ్చే జనం, పోయే జనంతో కళకళలాడుతోంది ఇంటిముందు కొన్ని కార్లు ఆగిఉన్నాయి.

సంజీవరావు తల తిరగడం ప్రారంభించింది. అతని నోటంట మాట రావడంలేదు. కళ్లవెంట ఆనందాశ్రువులు రాలుతున్నాయి స్నేహితుడి వైపు ప్రశ్నార్థకంగా చూశాడు

"ఈ రాత్రి పన్నెండు గంటలకి నీ పెద్ద కూతురు పెళ్లి ఇదుగో శుభలేఖ" అన్నాడు స్నేహితుడు జేబులోంచి ఓ కాగితాన్ని తీస్తూ అది తన బావమరది పంపించినది

" . . . నా మేనకోడలు, కీ॥శే॥ శ్రీ అధికార్ల నారాయణమూర్తిగారి జ్యేష్ఠ మనమరాలు అయిన చి॥ సౌ॥ సుశీలను మహారాజశ్రీ మల్లాది అచ్యుత రామయ్యగారి (రిటైర్డు పోలీసు సూపరింటెండెంటు) కనిష్ఠ పుత్రుడు చి. బాల్‌చందర్ (అసిస్టెంట్ ఇంజనీర్, రూర్‌కేలా) కు ఇచ్చి వివాహము చేయ పెద్దలు నిశ్చయించినారు గాన నీ తత్శుభముహూర్తమునకు "

శుభలేఖ చాలాసార్లు చదువుకున్నాడు పక్కన చూస్తే స్నేహితుడు లేడు కాసేపు అలానే నిల్చుండి తాపీగా భవనంలోకి అడుగుపెట్టాడు.

తన నెవరూ గమనించలేదు ఇంటిచుట్టూ తిరిగి, పెరటివైపు వెళ్లాడు పెరట్లో ఒక నౌకరు ఇతడివైపు అనుమానంగా చూశాడు "లబ్బీ! మాట మీ జనార్దనం బాబుగారితో అర్జంటుగా మాట్లాడాలి పిల్చుకొస్తావ్ ?" అని వాడి చేతులో ఒక పావలా పెట్టాడు

మరో పది నిముషాలకి తన బావమరిది వచ్చాడు సంజీవరావుని చూశాక గుర్తుపట్టడానికి ఒక నిముషం తీసుకున్నాడు

"నేనూ, జనార్దనం!" అన్నాడు సంజీవరావు

జనార్దనం అటూ ఇటూ చూశాడు అప్పుడే నౌకర్లంతా వింతగా చూస్తున్నా రిద్దర్నీ

"లోపలికి రా" అని దారితీశాడు బావమరిది

ఇద్దరూ మేడమీదికి వెళ్లారు మేడమీద ఒక గదిలోకి తీసుకువెళ్లి, తలుపులు గడియవేసి 'బావా! అని కావలించుకుని ఏడ్చాడు జనార్దనం,

"ఇన్ని సంవత్సరాలూ ఎక్కడున్నావ్ ? ఏమయ్యావు ? . "

ఒక వంద ప్రశ్న లడిగాడు సంజీవరావు చెప్పినదంతా విన్నాడు

"లక్ష్మి ఏదీ ?" అన్నాడు రావు

"లోపలుంది. నువ్విక్కడే ఉండు అక్కని తీసుకొస్తాను" అని వెళ్లిపోయాడు.

ఒక గంట గడిచింది. తలుపెవరో తట్టారు. ఆత్రుతతో తలుపు తీశాడు. ఒక నౌకరు భోజనంతో నిల్చుని ఉన్నాడు

భోజనం చేశాడు మరో గంట గడిచింది ఈసారు జనార్దనం తలుపు తట్టాడు తలుపు తీశాడు ఒక్క జనార్దనమే బయట నిల్చుని ఉన్నాడు లోపలికొచ్చి తలుపు మళ్లీ గడియ వేశాడు

"లక్ష్మి ఏదీ ?" అన్నాడు సంజీవరావు ఆశ్చర్యంగా

జనార్దనం వెంటనే జవాబు చెప్పలేదు

"అలా మంచంమీద కూర్చో ఇవాళ నీ పెద్ద కూతురు పెళ్లని ఎవరైనా నీ కీపాటికి చెప్పే ఉంటారు" అన్నాడు

ఉపాధ్యాయుడు : మీ వయస్సులో జార్జి వాషింగ్‌టన్ ఇంతకన్న పెద్ద లెక్కలు చేసేవాడు

ఒక విద్యార్థి : మీ వయస్సులో ఆయన అమెరికా ప్రెసిడెంటు అయ్యాడు సార్!

ఎం. టి రాజా

"చెప్పడమే కాదు శుభలేఖ కూడా నా జేబులో ఉంది"

"మరింకేం ? చూడు బావా ! గత పదిహేను సంవత్సరాలలోనూ ఈ ఊళ్లో ఊరూ పేరూ లేకుండా వచ్చి, నేటికి ఇంత హోదా, గౌరవం సంపాదించుకున్నాం"

"నే నిచ్చిన డబ్బుతో" అన్నాడు రావు కసిగా

"కాదనగలవా ? ఇదంతా నీ చలవే! కాని ఒక సంగతి నువ్వాలోచించాలి మన సంఘానికో దుర్బుద్ధి ఉంది ఒకసారి దాని నియమాలలోంచి కట్టుతప్పి అధోగతిపాలైనవాళ్లని అది మరి క్షమించదు వారికి దానిలో మరి స్థానంలేదు నువ్విప్పుడేమని మళ్లీ అందరిలో కలియగలవ్ ? ఇప్పుడీ క్షణంలో నిన్ను నేను ఈ పెళ్లి పందిరిలోకి తీసుకువెళ్లి "ఇదుగో ! ఈయన నా బావగారు పెళ్లికూతురు తండ్రిగారు" అన్నాననుకో వచ్చిన వారిలో ఎవరైనా నిన్ను గుర్తుపట్టి "అవును ఇతనే పదిహేను సంవత్సరాల క్రితం పదివేల రూపాయలు రైల్వేవారి దగ్గర దొంగలాడి పరారైన మనిషి" అని అన్నారనుకో అప్పుడు నీ కూతురు పెళ్లి అవుతుందంటావా ? బాగా ఆలోచించుకో నీ బిడ్డలు వృద్ధిలోకి రావాలంటే, నీ ఆశయాలు నెరవేరాలంటే నువ్వు గత పదిహేను సంవత్సరాలు నడిచినట్టే ఇకమీదట కూడా అజ్ఞాతంలోనే గడపడం అన్నివిధాలా మంచిదని అక్క చెప్పమంది. నువ్వు భార్యా బిడ్డల్ని దిక్కుమాలినవాళ్లగా చేసి ఆ డబ్బుతో రంగూను పారిపోయావని పుకార్లు పుట్టించాం నువ్వు రంగూను నుంచి రాసినట్టు ఒక దొంగ ఉత్తరం కూడా సృష్టించేసి ఆ ఉత్తరం నలుగురి చేతుల్లోనూ పడ్డట్టు చేశాం."

"అయితే ఇప్పుడు నన్ను రంగూను పొమ్మంటుందా ?"

"ఎంత మాట ! ఎంత మాట ! అలా ఎందుకంటుంది ? ఏదైనా దూరదేశానికి వెళ్లి మారు పేరుతో మాకు ఉత్తరాలు రాయమంటుంది నీకే లోపమూ రాకుండా అక్కడ నీకు సరిపోయినంత డబ్బు మేము పంపిస్తూ ఉంటాం"

"నువ్వు ఈ సంప్రతింపులు చెయ్యడానికి పూర్తిగా రెండు గంటలు తీసుకున్నావు అంచేత బహుశా ఈ విషయం కూడా మీరు ఆలోచించి ఉంటారు. ఒకవేళ నేను ఆమె చెప్పినట్టు చెయ్యడానికి నిరాకరిస్తే ?"

జనార్దనం చిన్న నవ్వు నవ్వాడు

"సరిగ్గా నే ఊహించావు బావా ! మే మది కూడా ఆలోచించాం. కింద ఇద్దరు వస్తాదుల్ని తయారుగా ఉంచాను నీ నిర్ణయం ఏమిటో నువ్వు చెప్పగానే నిన్ను వాళ్లిద్దరూ గప్‌చిప్‌గా ఈ ఊరవతలకి తీసుకొని పోతారు ఒక వారం రోజులదాకా మరి నువ్వెవరికీ కనపడవు ఈలోపున పెళ్లిసందడి పూర్తిగా తగ్గిపోతుంది తర్వాత నీ ఆచూకీ పోలీసులకి చెప్పి ఆ దొంగతనం నేరానికి నిన్ను మళ్లీ జైలుకి పంపిస్తాం"

చాలాసేపు ఇద్దరూ ఒకరి ముఖా లొకరు చూస్తూ నిశ్శబ్దంగా ఉండిపోయారు.

"ఏమంటావ్ ?" అన్నాడు జనార్దనం ఆఖరికి.

ఒక వేడి నిట్టూర్పు విడిచాడు సంజీవరావు.

"జనార్దనం ! నువ్వు చెప్పినట్టే కానియ్. కాని వెళ్లేముందు నాదో ఆఖరి కోరిక లక్ష్మిని ఒకసారి చూసిపోతాను" అన్నాడు

జనార్దనానికి జాలి వేసింది "సరే ఉండు" అని కిందికి వెళ్లాడు మరో పది నిముషాలకి గది గుమ్మం దగ్గర గలగలమని శబ్దం వినిపించి మంచం మీద కూర్చున్న సంజీవరావు వంచిన ముఖం ఎత్తాడు

గుమ్మం దగ్గర తన భార్య నిల్చుని ఉంది. ఆమె ముఖంలో ఎటువంటి భావనా లేదు చేతుల నిండా బంగారు గాజులు, చెవులకు, ముక్కుకు, మెడలో బంగారు తొడుగులు ఆ దీపంకాంతిలో తళతళ మెరుస్తున్నాయి

ఫక్కున నవ్వాడు సంజీవరావు

"లక్ష్మి ! నిన్ను పదివేల రూపాయల నాగుపాము కరచింది నీ వొళ్లు ఎంత పచ్చగా ఉందో ! సాధువు ఏమన్నాడో తెలుసా ? 'ఎందుకు నాయనా! అలా ఊరికే పరుగెత్తుతున్నావ్ ?' అన్నాడు పిచ్చి నాయన ! వాడి కేం తెలుసూ నువ్వు ఫస్టు క్లాసులో పారిపోతున్నావని ! మరి నేనో ? నా పచ్చ లాంతరు ఏది ? ఏదీ నా ఆకుపచ్చ లాంతరూ ? మరచెంబులో దాచేశావా ? మూత తియ్యకూ ! అందులో నాగుపాముంది నాగుపామూ ! పదివేల రూపాయల నాగసర్పం ! . . ." అలా నవ్వుతూనే ఉన్నాడు సంజీవరావు. ★